క్లుప్తంగా

మంత్రిని కలిసిన నాయకులు


మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న నాయకులు

దమ్మపేట: రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కాంగ్రెస్ నాయకులు పలువురు కలిశారు. మండలంలోని గండుగులపల్లి నివాసంలో చర్ల మార్కెట్ చైర్మన్ ఈర్వా శ్రీను మంత్రిని కలిసి సన్మానించారు. తొలుత అప్పారావుపేట శివారులోని సొంత వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన మంత్రి పంటలను పరిశీలించారు. నాయకులు కొయ్యల అచ్యుతరావు, కాసాని నాగప్రసాద్, కేవీ.సత్యనారాయణ, ఎర్రా వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల తనిఖీ


ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దాతలు

అశ్వాపురం: మండల పరిధిలోని మిట్టగూడెం గ్రామంలోని గురుకుల బాలుర డిగ్రీ కళాశాలను తహసీల్దార్ స్వర్ణలత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల వంట గదిని పరిశీలించి ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారో లేదో సిబ్బంది, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి ఎన్ఆర్ఐ దంపతులు పూర్ణం మంజరి, నాగప్రమోద్ కుమార్ దంపతులు కళాశాలలో విద్యార్థులకు తాగు నీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్‌ను వితరణగా అందజేయగా ప్రారంభించారు. డిగ్రీ ఫలితాలలో బీజెడ్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి రాకేష్ 9.06 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలవగా సన్మానించారు. ప్రిన్సిపల్ బందారు రవి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ..

అశ్వాపురం: మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీలో గురువారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పలువురు మృతిచెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్నా అశోక్‌కుమార్, మేడవరపు సుధీర్, టేకుల సురేష్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

తండాలను రెవెన్యూ పంచాయతీలుగా మార్చాలి

గుండాల: రాష్ట్రంలో నూతనంగా గ్రామపంచాయతీలుగా ఏర్పాటైన తండాలను రెవెన్యూ పంచాయతీలుగా ఏర్పాటుచేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు, జిల్లా అధ్యక్షులు ధారావ సురేష్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కాచనపల్లి గ్రామ పంచాయతీ జగ్గుతండాలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గిరిజనులకు ఇచ్చిన ప్రతీ హామీని వెంటనే అమలు చేయాలని, అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షుడిగా గూగులోత్ నగేష్ నాయక్‌ను నియమించడం త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామన్నారు. సేన జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు నాయక్, బానోత్ కిషన్ నాయక్, బోడ శేఖర్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సెంటర్‌లో పుట్టినరోజు..

అశ్వారావుపేటరూరల్: ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని అశ్వారావుపేటలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలోగల డయాలసిస్ సెంటర్‌లో కిడ్నీ వ్యాధి బాధితుడి జన్మదిన వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించారు. బాధితుడితో కేక్ కట్ చేయించి, రోగులకు పంచారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాధ రుక్మిణి, డాక్టర్ విజయ్ కుమార్, ల్యాబ్ టెక్నిషియన్ జిలానీ, కృష్ణ, స్టాఫ్‌నర్సులు ఉన్నారు.

నాయకుల ముందస్తు అరెస్ట్

దమ్మపేట: కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాకు వామపక్ష పార్టీల అనుబంధ రైతు సంఘం నాయకులు వెళ్లకుండా పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందన్నారు. అరెస్టయిన వారిలో దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, బత్తుల సాయి, ధర్మ, వీరబాబు తదితరులు ఉన్నారు.



రంగుల పండుగ రానే వచ్చింది. కాముని దహనం మరుసటి రోజు చిన్నాపెద్ద తేడా లేకుండా రంగుల్లో మునిగితేలుతూ హోలీ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. భిన్న మతస్తులు వారి సంప్రదాయాలకు అనుగుణంగా ఆయా పద్ధతుల్లో ఈ పండుగను జరుపుకుంటారు. హోలీ అంటేనే రంగులు! వివిధ వర్గాల ప్రజల అభిరుచులకు అనుగుణంగా రంగులను విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో రంగులు, వాటర్‌గన్‌ల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. – భద్రాచలంఅర్బన్



రంగుల పండుగకు సిద్ధం..


రంగులు, వాటర్‌గన్‌లు విక్రయాలు..

నేడు హోలీ..
- జోరుగా రంగులు, వాటర్‌గన్‌ల విక్రయాలు
- సహజ రంగులే మేలంటున్న నిపుణులు
- ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దంటున్న పోలీసులు

హోలీ పండుగను ఆనందోత్సవంగా జరుపుకునేందుకు అంతా సిద్ధమయ్యారు. అయితే ప్రస్తుతం ఎవరూ సహజరంగులతో కాకుండా కేవలం మార్కెట్లో లభిస్తున్న కృత్రిమ రంగులతోనే హోలీని జరుపుకుంటున్నారు. కానీ, ఈ కృత్రిమ రంగులతో హోలీ ఆడుకుని శరీరానికి పూసుకోవడంతో అనారోగ్య సమస్యలు తప్పవంటున్నారు వైద్య నిపుణులు చెబుతున్నారు రసాయన రంగులకు బదులు గోరింటాకు పొడి, కుంకుమ, పసుపు, టమాటా గింజలు, మోదుకు పూలపొడితో తయారు చేసిన రంగులను హోలీలో ఉపయోగించడం వల్ల చర్మానికి ఇబ్బంది లేకుండా ఉంటుందని చెబుతున్నారు.

ఆకట్టుకునేలా వాటర్‌గన్‌లు..

భద్రాచలం పట్టణంలో హోలీ సందర్భంగా మార్కెట్‌లో భిన్నమైన రంగుల విక్రయాలు సాగుతున్నాయి. పలు ప్రాంతాల నుంచి తెచ్చిన సప్తవర్ణాలు విక్రయిస్తున్నారు. రంగులతో పాటు వాటర్ కలర్స్, ఎలాంటి రసాయనాలతో తయారుకాని రంగులను కూడా మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. అదేవిధంగా ఆకట్టుకునేలా మార్కెట్లోకి విభిన్న రకాల్లో ఉన్న హోలీ గన్నులు అందుబాటులో ఉన్నాయి. పిల్లలు రంగులు చల్లుకునేందుకు భిన్నమైన వస్తువులు అందుబాటులోకి వచ్చాయి. వాటర్ గన్స్, ఫిస్టల్స్, ఆర్మీ గన్స్, డ్రాగన్ గన్ త్రిశూల్, హ్యామర్(సుత్తి), గొడ్డలి, కార్ గన్ ఇలా రకరకాల గన్స్ మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఈ గన్స్ రూ. 20లు మొదలు రూ. 400 వరకు ధర ఉన్న వాటర్ గన్స్ విక్రయాలు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా హోలీ ఆనందం కుటుంబంలో విషాదం నింపకుండా చూసుకోవాలని, చెరువులు, వాగులు, కుంటల వద్ద జాగ్రత్తలు పాటిస్తూ హోలీని జరుపుకోవాలని పోలీసులు కోరుతున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి..
- రసాయనిక రంగులతో చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి తక్కువ మోతాదులో రంగులు పూసుకోవాలి.
- కళ్లల్లో రంగులు పడితే కంటి సమస్యలు వస్తాయి. కళ్లల్లో పడకుండా చూసుకోవాలి.
- రంగులు గాలిలో కలిసిపోయి నోటిలోకి, శ్వాసనాళాల్లోకి వెళ్లి ఆరోగ్య సమస్యలు ఏర్పడుతాయి. కాబట్టి మాస్కులు లాంటివి వాడాలి
- హోలీ ఆడిన వెంటనే శుభ్రంగా కడుక్కోవాలి.
- ఈత రాకుండా నీటిలో దిగకూడదు.
- చెరువులోతు తెలియకుండా ఈత కొట్టడం, నీటిలో విన్యాసాలు, సెల్ఫీలు తీసుకోవడం సరికాదు.
- మద్యం సేవించిన తర్వాత ఈత కొట్టొద్దు.

ప్రాణాలతో చెలగాటం వద్దు



రంగుల పండగ పూర్తయిన తర్వాత చాలామంది చెరువులు, నదులు వద్దకు వెళ్తుంటారు. అలాకాకుండా ఇంటివద్దనే రంగులను కడుక్కోవడం ఉత్తమం. చెరువులు, బావుల వద్దకు వెళ్లి, ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. – విక్రాంత్ కుమార్ సింగ్, ఏఎస్పీ

రసాయనాలతో ప్రమాదం



రంగులు ఏవైనా కళ్లల్లోపడకుండా జాగ్రత్తపడాలి. హానికర రసాయనాలతో కూడిన రంగులతో రెటినా దెబ్బతినే ప్రమాదం ఉంది.ఆల్సర్లు, పుండ్లు ఏర్పడి శాశ్వతంగా కంటిచూపు దెబ్బతినే అవకాశం ఉంది. – డా.సంతోష్, కంటి వైద్యనిపుణుడు, భద్రాచలం

అంతంత మాత్రంగానే అమ్మకాలు..



ఈ ఏడాది హోలీ వస్తువుల విక్రయాలు అంతకా లేవు, ప్రతి ఏడాది పిల్లలు హోలీ ముందు రోజు వచ్చి నీటి గన్నులు, రంగులు కొనుగోలు చేస్తుంటారు. ఈ ఏడాది నీటి గన్నులు వివిధ రకాల్లో వాచ్చాయి. – మోహన్ మనోజ్, దుకాణం యజమాని, భద్రాచలం

పాఠశాలల్లో ముందస్తు హోలీ


హోలీ సంబురాల్లో ఉపాధ్యాయులు, చిన్నారులు

ములకలపల్లి: మండలపరిధిలోని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా గడిపారు. హెచ్ఎం శంకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.


కలర్ పేపర్లు, పూలు చల్లుకుంటూ..

చర్ల: మండల పరిధిలోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు హోలీ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పీవీ రమణ మాట్లాడుతూ రసాయనాలు కలిపిన రంగులను వాడే బదులు సహజ సిద్ధమైన రంగుల మిశ్రమాలను తయారు చేసి పండుగ జరుపుకోవాలన్నారు. ఇన్‌చార్జి హెచ్ఎం తుర్రం జ్యోతి, ఉపాధ్యాయులు జయమ్మ, మంజులవాణి, కల్యాణి, యాదగిరి, సురేష్ బాబు, పిడి శ్రీను ఉన్నారు.


ఎక్స్‌లెంట్ పాఠశాలలో..

మణుగూరు రూరల్: మున్సిపాలిటీలోని పైలట్ కాలనీలో గల ఎక్స్‌లెంట్ హైస్కూల్‌లో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ ఎండి.ఖాదర్, చైర్మన్ యూసఫ్‌షరీఫ్, డైరెక్టర్లు యాకుబ్ షరీఫ్, షమీనా, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

భక్తులకు ఆహ్వానం

దుమ్ముగూడెం : శ్రీ రామనవమిని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నేడు కల్యాణ తలంబ్రాలు కలిపే కార్యక్రమానికి భక్తులకు ఆహ్వానం పలుకుతున్నట్టు ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శ్రీ రామనవమి సందర్భంగా కల్యాణానికి తలంబ్రాలు కలిపే కార్యక్రమం అనంతరం వసంతోత్సవాలను సాంప్రదాయబద్ధంగా అర్చక స్వాములు నిర్వహిస్తారని భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

చిన్నారికి చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న సీఈ బిచ్చన్న

మణుగూరు రూరల్: తల్లిదండ్రుల మరణంతో అనాథగా మారిన చిన్నారి కొమరం లాస్యశ్రీకి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సీఈ బి.బిచ్చన్న, ఉద్యోగులు భరోసాగా నిలిచారు. పినపాక మండలం బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన కొమరం లాస్యశ్రీ తల్లిదండ్రులు ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న ఉద్యోగులు సీఈ బిచ్చన్నకు వివరించారు. వెంటనే స్పందించిన సీఈ బిచ్చన్న లాస్యకు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా లాస్య వైద్య, విద్యా ఖర్చులన్నీ బీటీపీఎస్ ఉద్యోగులు భరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ డీఈ సత్యనారాయణ, సేఫ్టీ డీఈ ఆనంద్‌ప్రసాద్, ఏడీ సత్యనారాయణమూర్తి, ఆదివాసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తాటి వెంకటేశ్వర్లు, ఉద్యోగులు ఆరీఫ్, సభా, అల్తాఫ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వ్యాఖ్యలు సరికాదు

భద్రాచలంటౌన్: పార్లమెంట్‌లో ఎంపీ డీకే అరుణ వాల్మీకి, బోయాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని అన్న వ్యాఖ్యలను సరికాదని, వెంటనే వెనక్కి తీసుకోవాలని భద్రాచలం ఆదివాసీ సమితి(బీఏఎస్)కమిటీ నాయకులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చడానికి ఆదిమ లక్షణాలు, భౌగోళిక ఒంటరితనంతో పాటు విలక్షణమైన సంస్కృతి సంప్రదాయాలో అర్హతలు ఉన్న తెగలను మాత్రమే జాబితాలో చేర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. కానీ ఇవేమీ పరిగణలోకి తీసుకోకుండా వాల్మీకి, బోయ కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చే దిశగా చర్యలు తీసుకోవాలని కోరడం దారుణమైన చర్య అని అభివర్ణించారు.

ప్రతీ ఇంట్లో ఇంకుడుగుంత ఉండాలి


పినపాక: పరిశీలిస్తున్న ఎంపీడీఓ సునీల్


అశ్వారావుపేటరూరల్: ఇంకుడుగుంత తీస్తున్న సిబ్బంది

పినపాక: ప్రతీ ఇంటి ఆవరణలో ఇంకుడుగుంత ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీఓ సునీల్ కుమార్ సూచించారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని బయ్యారం పరిషత్ ఉన్నత పాఠశాలలో, జానంపేట గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించారు. భూగర్భ జలాలను పెంచడానికి, వృథాగా నీరు పోకుండా ఉండడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎంపీఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'ఇంకుడు గుంత' నిర్మాణాలకు శ్రీకారం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం, నందిపాడు, గుమ్మడవల్లి, జమ్మిగూడెం, నారాయణపురం, తిరుమలకుంటతోపాటు పంచాయతీ కార్యాలయాల ఆవరణలో గురువారం ఇంకుడు గుంతల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు సాయి, అలివేలు, బాబు, కార్తీక్, మహేశ్వరి పాల్గొన్నారు.

'కాంప్లెక్స్' వార్షికోత్సవం

అశ్వారావుపేటరూరల్: రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కాంప్లెక్స్ డే నిర్వహించి, పలు అంశాల్లో అశ్వారావుపేట స్కూల్ కాంప్లెక్స్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి ఆదర్శంగా తీర్చిదిద్దారని ఎంఈఓ పీ.ప్రసాద్ రావు అన్నారు. గురువారం స్థానిక యూపీఎస్ పాఠశాలలో అశ్వారావుపేట కాంప్లెక్స్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలమేళాలో మండల స్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికైన నందమూరినగర్ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సీఆర్‌పీ ప్రభాకరాచార్యులు సంపాదకత్వంలో విద్యార్థుల రచనలతో వెలువడిన 'సృజన కిరణం' నాల్గొవ సంచికను ఆవిష్కరించారు. అనంతరం పలువురు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం హరిత, కార్యదర్శి సత్యనారాయణ, టీచర్లు పాల్గొన్నారు.

కల్యాణాలకు ముస్తాబు


వేణుగోపాలస్వామి దేవాలయం

చర్ల: మండలంలోని దేవానగరం, కుదునూరు గ్రామాల్లో గల వెంకటేశ్వర స్వామి దేవాలయం, వేణుగోపాల స్వామి దేవాలయాలు కల్యాణానికి ముస్తాబయ్యాయి. దేవాలయాలకు రంగులు దిద్దడంతోపాటు విద్యుద్దీపాలతో అలంకరించారు. కల్యాణాల అనంతరం అన్నదానాలు చేసేందుకు సైతం ఆలయాల్లో ఏర్పాటు చేశారు.

వితరణలు..

విద్యార్థినులకు పరీక్షా ప్యాడ్లు..

మణుగూరు రూరల్ : మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థినులకు వైష్ణవి మిల్క్ వారి సహకారంతో పట్టణ పురోహితుడు శేషగిరిశర్మ గురువారం పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.

పేద కుటుంబానికి నగదు..

అశ్వాపురం: మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ముగ్గు కృష్ణ ఇటీవల మృతి మృతి చెందగా బాధిత కుటుంబానికి హమాలీ సంఘం నాయకులు తులసి ఆనందరావు ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఉప సర్పంచ్ కమటం ఎల్లయ్య, తోట సాంబశివరావు, బైరు సైదులు, గుంజాల కృష్ణ, బచ్చు నవీన్, బైరు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి బియ్యం...

అశ్వాపురం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన కావటి గట్టుమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుమారుడు కావటి శ్రీనుతో చదువుకున్న మిత్రులు క్వింటా బియ్యం వితరణగా అందజేశారు.


అశ్వాపురం: నగదు అందజేస్తున్న మిత్రులు


మణుగూరు రూరల్ : విద్యార్థినులకు ప్యాడ్లు..

బుల్లితెర తారల సందడి


తిర్లాపురంలో టీవీ నటులు

పినపాక: మండల పరిధిలోని తిర్లపురం ఆదివాసీ గ్రామంలో గురువారం బుల్లితెర తారలు సందడి చేశారు. మన గ్రోమోర్ ఆధ్వర్యంలో 'పల్లెకు పోదాం రా' అనే కార్యక్రమంలో భాగంగా బిగ్‌బాస్ ఫేమ్ శ్రీ సత్య, గీతా రాయల్, పవిత్ర, యాంకర్ అనిల్ ఆదివాసీలను కలిసి సందడి చేశారు. ఆటపాటలతో అలరించారు. గ్రామంలో సోలార్ ద్వారా మంచినీరు ఏర్పాటు చేసేందుకు సంస్థ ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మన గ్రోమోర్ రిటైల్ హెడ్ బాబు, చీఫ్ మార్కెటింగ్ మేనేజర్ శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎంపికపై హర్షం

భద్రాచలంటౌన్: కాంగ్రెస్ పార్టీ తరుపున శాసన సభ్యుల ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ ఏకగ్రీవ ఎన్నికపై టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. పార్టీని నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుందని దయాకర్ విషయంలో రుజువైందన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్‌ను ప్రకటించడంపై మండల కన్వీనర్ సునిల్ హర్షం వ్యక్తం చేశారు.

ఆటోలకు నంబర్ స్టిక్కర్లు తప్పనిసరి

అశ్వారావుపేటరూరల్: పోలీస్ శాఖ నుంచి జారీ చేసిన సీరియల్ నంబర్ల స్టిక్కర్లను ప్రతీ ఆటోకు అంటించాలని ఎస్సై టీ.యయాతి రాజు అన్నారు. గురువారం అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్లోని ఆటో డ్రైవర్లకు సీరియల్ నంబర్ల స్టిక్కర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు ఎస్సై రామ్మూర్తి, ట్రెయినీ ఎస్సై అఖిల, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదానం

మణుగూరు రూరల్: మండలంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పట్టణానికి చెందిన ఇంజపురి రమాదేవి, రాజేష్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అన్నదాతలను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

పినపాక: పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ప్రతిష్టంగా ఏర్పాటుచేయాలని, ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు చేపట్టాలి డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం మండల పరిధిలోని పినపాక జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు వసతులు కల్పించాలన్నారు. కాపీ కొట్టకుండా, ప్రతీ విద్యార్థిని పరీక్షించి లోనికి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సమ్మక్క, సారలమ్మ జాతర


వనంను తీసుకొస్తున్న వంశస్తులు

గుండాల: ఆళ్లపల్లి మండలం సంధిబందం గ్రామంలో బొమ్మల వారి ఇలవేల్పు సమ్మక్క సారలమ్మ జాతరను సంధి బంధంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం వనం రాకతో నిండు జాతర సంతరించుకుంది. వనం తీసుకొస్తుండడంతో డోలుచప్పులతో మహిళలు పూనకాలతో ఊగిపోయారు. దేవతలను గద్దెలపై ప్రతిష్ఠించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. జోగసారయ్య, రమేష్, బుర్రయ్య, సమ్మయ్య, వసంతరావు, రామచంద్రయ్య, రామయ్య, నాగేశ్వరరావు ఉన్నారు.

సంస్థను కాపాడుకుందాం

మణుగూరు రూరల్ : సింగరేణి సంస్థను కాపాడుకుందామని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదేళ్లుగా సంస్థలో కొత్త గనులను ప్రారంభించకపోవడంతో రాబోయే రోజుల్లో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తనున్నాయన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, ఉపాధ్యక్షుడు ఎంబి.రామ్, నరసయ్య, మేకల ఈశ్వరరావు, నాగరాజు, సురేందర్, కుమారస్వామి, రాజశేఖర్, రవికుమార్, పాపారావు, శరత్, సతీష్, కృష్ణ, అబ్రహం పాల్గొన్నారు.

ఉద్యోగ నియామకాలు ఆపాలి


దీక్షలో నాయకులు

చంద్రుగొండ: ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఉద్యోగ నియామకాలు ఆపాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్ ఎదుట గురువారం రిలే దీక్షలు చేపట్టారు. చాపలమడుగు వెంకటేశ్వర్లు, రామరాజు, మధు, పుల్లయ్య, నరేష్ ఉన్నారు.

ఆస్పత్రిలో పండ్లు పంపిణీ..

మణుగూరు టౌన్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకట్ ఆధ్వర్యంలో వంద పడకల ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. అనంతరం అమ్మానాన్న వృద్ధాశ్రమంలో మహిళలకు చీరలు అందజేశారు. బాల వెలుగు పాఠశాలలో ఉన్న అనాథ పిల్లలచేత కేక్ కటింగ్ చేపించి మిఠాయి పొట్లం అందించారు. నాయకులు ఇజ్రాయిల్, పవన్‌కుమార్, ముకేశ్, కోన వెంకటేశ్, శ్రీనివాస్, వినోద్, కటారి ప్రసాద్, నాగరాజు, రేవన్, ఏనిక ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట బస్టాండ్ సెంటర్లో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచారు. నాయకులు సంకా ప్రసాద్, తాడేపల్లి రవి, సత్యనారాయణ, సీహెచ్ బజారయ్య, మోటూరి మోహన్, సోమాని రమేష్, నక్కా రాంబాబు, హుస్సేన్ ఉన్నారు.


మణుగూరు టౌన్: కేక్ కట్ చేస్తున్న చిన్నారులు

ములకలపల్లి: మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల పుష్పాల సాయి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కొమరయ్య, పుష్పాల చందర్‌రావు, బాబూరావు, బైటి రాజేశ్, హనుమంతు, అయితంరాజు నాగేశ్వరరావు, శ్రీను, సాధు, శ్రీరాముల లక్ష్మీనారాయణ, రాకేశ్ ఉన్నారు.